జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 10 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7

## ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలి: జిల్లా కలెక్టర్



**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఇల్లందు మండలం సుభాష్ నగర్ లోని ఊర గుట్ట నేచర్ పార్క్ ను సందర్శించి, అక్కడ పర్యాటకులను ఆకర్షించడానికి, నేచర్ పార్క్ అభివృద్ధి కి అవకాశాలు, భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలను

మిగతా 2 లో...


“కొత్తగూడెం పట్టణంలో ఆర్య వైశ్యుల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచిన “ఆర్య వైశ్య అన్నదాన సత్రం” ప్రతిష్ఠకు అంతర్గత విభేదాలతో ప్రస్తుతం ముప్పు ఏర్పడిందని ఆ కుల ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా ఆర్య వైశ్యుల భక్తి విలువలకు, సామాజిక ఐక్యతకు ఈ సత్రం ఓ ప్రతీక. 1930లలో ఆవిర్భవించిన ఈ సత్రం పేదలకు అన్నదానం, భక్తులకు ఆశ్రయం, కుటుంబ వేడుకలకు వేదికగా.. ఆర్యవైశ్యుల సామూహిక విశ్వాసానికి చిరునామాగా నిలిచింది. తదుపరిగా వాసవి మాత ఆలయ నిర్మాణంతో మరింత భక్తి కేంద్రమై, పట్టణ ప్రజలందరి గౌరవాన్ని సంపాదించింది. కానీ నేడు ఈ సత్రం చరిత్రే ప్రశ్నార్థకమవుతోంది.”

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



### ఆర్యవైశ్య అన్నదాన సత్రం ప్రతిష్ఠకు
# విభేదాల ముప్పు

- ఆత్మగౌరవ ప్రతీకపై అంతర్గత విభేదాల మబ్బులు
- అభివృద్ధి వర్సెస్ స్వార్థం – సత్రం భవిష్యత్తు ప్రశ్నార్థకం
- ఎండోమెంట్స్ జోక్యం లేని స్వయం ప్రతిపత్తి
- అయినా గందరగోళం ఎందుకు?
- పట్టా వివాదం.. ప్రతిష్ఠకు కొత్త అడ్డంకి.
- ఐక్యతే సత్రం రక్షణ.. విభేదాలు మచ్చలు మాత్రమే..






# గంజాయి మత్తులో.. ఆన్లైన్ ఉచ్చులో..



- గ్రామాలకు విస్తరిస్తున్న ఆన్లైన్ బెట్టింగ్, గంజాయి
- చెడు వ్యసనాలకు ఆకర్షితులవుతున్న యువత

**పాల్వంచ , సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి ):** పట్టణాలకే పరిమితమైన ఆన్లైన్ గేమ్స్, క్రికెట్ బెట్టింగ్, గంజాయి మత్తు క్రమక్రమం గా పల్లెలకు కూడా పాకుతోంది. అంతేకాకుండా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం అందు బాటులో ఉంటుండడంతో యువత మద్యానికి బానిసలవుతున్నారు. గతంలో పల్లెల్లో విచ్చలవిడిగా ఉన్న గుడుంబా దుకాణాలు ప్రస్తుతం కనిపించకుండా చేసిన అధికారులు.. బెల్ట్ షాపులను మాత్రం అరికట్టలేకపోతున్నారు. పాల్వంచ రూరల్ గ్రామాలలో రాత్రి సమయంలో ప్రతి షాపులో మద్యం అమ్మకాలు

మిగతా 2 లో...

## మిషన్ భగీరథ సంపులో పడి ముగ్గురు మృతి

**చర్ల, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం ఉంజుపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది .ఉంజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ సంపులో పడి ముగ్గురు కార్మికులు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే చర్ల మండలంలో ఉంజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకుకు మోటార్ కనెక్షన్ పెట్టె క్రమంలో



2 లో...

## ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
సంభంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊరగుట్ట నేచర్ పార్క్ జిల్లాలో సహజసిద్ధమైన అద్భుత సౌందర్యాన్ని కలిగిన ప్రదేశమని, దీనిని సక్రమంగా అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని పేర్కొన్నారు. పార్క్ అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో పురోగతితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు.ఊరగుట్ట నేచర్ పార్క్ లో ట్రెక్కింగ్ మార్గాలు, జిప్ లైన్, ప్లే ఏరియా, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి వినోదాత్మక వసతులు ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యువత, కుటుంబాలు, విద్యార్థులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఆకర్షితులయ్యేలా వినోదం, భద్రత, విశ్రాంతి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్క్ లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. పార్క్ లో ఏర్పాటయ్యే స్టాల్స్, ఫుడ్ కార్నర్స్, హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు వంటి వాటిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి కలుగుతుందని, స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఊరగుట్ట నేచర్ పార్క్ ను జిల్లాలో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం లక్ష్యమని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త దారులు తెరవబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, ఎఫ్డిఓ కరుణాకర చారి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి, యంపిడిఓ ధన్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సంపులో పడి ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి...)



సంపులోకి చర్ల మండలం లింగాపురం పాడుకు చెందిన నీలం తులసిరామ్ సంపులోకి దిగగా ఒక్కసారిగా ఆక్సిజన్ అందకుండా పోయి ఊపిరాడక పంపులో పడిపోవడం జరిగింది. అతనిని కాపాడే క్రమంలో ఉంజుపల్లి గ్రామానికి చెందిన కాక మహేష్ ప్రయత్నించగా అతనికి కూడా ఊపిరాడక సంపులో పడిపోవడం జరిగింది . ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ కి చెందిన అనసూయ ఆవుల రాజు ,తణుకు కు చెందిన ఇషాక్ లు వారిని కాపాడే క్రమంలో ప్రయత్నించగా వారు కూడా అపస్మాల స్థితిలోకి వెళ్ళటం జరిగింది .అక్కడ ఉన్న స్థానికులు హుటాహుటిన వారందరినీ చర్ల మండలం లోని సి హెచ్ సి తరలించడం జరిగింది వారిని పరీక్షించిన డాక్టర్ కాంత్ చర్ల మండలం లింగాపురం పాడుకు చెందిన నీలం తులసీరామ్, ఉంజు పల్లికి చెందిన కాక మహేష్ లు మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. మిగిలిన ఇద్దరిని చర్ల సిహెచ్ డాక్టర్ కాంత్ ప్రథమ చికిత్సను అందించి అనంతరం మెరుగైన చికిత్స కొరకు భద్రాచలం పంపించడం జరిగింది భద్రాచలం చేరుకున్న వారిలో ఇషాక్ మృతి చెందడం జరిగింద. ఈ క్రమంలో సాయంత్రం మృతుల కుటుంబీకులు చర్ల సిహెచ్ సి వద్ద గ్రామస్తులు అందరూ కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఎవరైతే కాంట్రాక్టర్ ఉన్నారో కాంట్రాక్టర్ వచ్చి మృతుల కుటుంబాలకి 30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగింది. ఒకపక్క అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ముగ్గురు కార్మికులు మృతి చెందారని చర్ల మండల వాసులు అంటున్నారు. పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులు చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు . విషయం తెలుసుకున్న చర్ల మండల సి ఐ రాజవర్మ ,ఎస్సై నర్సిరెడ్డి ,చర్ల మండలం తాసిల్దార్ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించిన తర్వాత దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.

# ఆర్యవైశ్య అన్నదాన సత్రం ప్రతిష్ఠకు విభేదాల ముప్పు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి) :**కొత్తగూడెం పట్టణంలో ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచిన "ఆర్యవైశ్య అన్నదాన సత్రం" ప్రతిష్ఠకు అంతర్గత విభేదాలతో ప్రస్తుతం ముప్పు ఏర్పడిందని ఆ కుల ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా ఆర్యవైశ్యుల భక్తి విలువలకు, సామాజిక ఐక్యతకు ఈ సత్రం ఓ ప్రతీక. 1930లలో ఆవిర్భవించిన ఈ సత్రం పేదలకు అన్నదానం, భక్తులకు ఆశ్రయం, కుటుంబ వేడుకలకు వేదికగా.. ఆర్యవైశ్యుల సామూహిక విశ్వాసానికి చిరునామాగా నిలిచింది. తదుపరిగా వాసవి మాత ఆలయ నిర్మాణంతో మరింత భక్తి కేంద్రమై, పట్టణ ప్రజలందరి గౌరవాన్ని సంపాదించింది. కానీ నేడు ఈ సత్రం చరిత్రే ప్రశ్నార్థకమవుతోంది. అభివృద్ధి పేరుతో భవన పునర్నిర్మాణం పనులు జరుగుతుండగానే, కొందరి స్వార్థపరుల ఒత్తిళ్లు, ఉచితంగా షాపులు కావాలన్న డిమాండ్లు, కమిటీపై తప్పుడు ప్రచారం.. ఇవన్నీ కలసి సత్రం ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయి. దీంతో ఆ సంఘంలో అంతర్గత విభేదాలు మరింత ముదిరి సత్రం భవిష్యత్తుపై మబ్బులు కమ్ముతున్నాయి.

### 8 దశాబ్దాలుగా సేవలతో కూడిన చరిత్ర..

1935 – 40 దశకంలో ఆర్యవైశ్య భక్తులకు నివాసం, అన్నదానం సౌకర్యార్థం కోసం షెల్టర్ ఏర్పాటు చేయడం నుండి ఈ సత్రం సేవలు ప్రారంభమైంది. అనంతరం తూనుగుంట్ల వెంకట్రామయ్య శ్రేష్టి ఆధ్వర్యంలో నిర్వహించబడిన సత్రం 1963లో కొత్తగూడెం ఆర్యవైశ్య ప్రముఖుల ఆధీనంలోకి వెళ్లి అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయబడింది. అప్పటి నుంచి ప్రతి పాలక మండలి ఎన్నికల ద్వారా ఏర్పడి సత్రం అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఆనాటి నుండి పేదలకు ఉచిత సౌకర్యాలు, వివాహాలు, సామూహిక సమావేశాలకు వేదికగా నిలుస్తూ సత్రం గుర్తింపు మరింత తెచ్చుకుంది. 1988లో సత్రం ప్రాంగణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. ఈ ఆలయం కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా పట్టణ ప్రజలందరికీ విశ్వాస బలం అయింది. 2022లో ధ్వజ స్తంభం పునర్నిర్మాణం జరగడంతో ఈ ఆలయ ప్రతిష్ఠ మరింత పెరిగింది. సత్రం – ఆలయం అనుబంధం, ఆధ్యాత్మికత – సామాజికత కలయికగా ఈ ప్రాంగణం ఒక సాంస్కృతిక కేంద్రంగా మారింది.

### అభివృద్ధి వర్సెస్ స్వార్థం వివాదం..

కాలక్రమేణ ఈ సత్రం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో మున్సిపల్ అధికారులు డిస్మెంటల్ ఆదేశాలు ఇవ్వగా, కొత్త భవన నిర్మాణానికి కమిటీ శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం 70 శాతం పనులు పూర్తవగా, గ్రౌండ్ ఫ్లోర్ లో 12 షాపులు సిద్ధం అయ్యాయి. వాటి అద్దె ఆదాయాన్ని సత్రం నిర్వహణతో పాటు పేద, మధ్య తరగతి కుటుంబాలకు సహాయం అందించేందుకు వినియోగించనున్నాట్టు సభ్యులు తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు ఉచితంగా షాపులు కేటాయించాలని ఒత్తిడి తెచ్చి వివాదాలు రగిలిస్తున్నారని, "సమాజ ప్రయోజనం ముందు, వ్యక్తిగత డిమాండ్లు వెనుక" అనే కమిటీ నిర్ణయాన్ని వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాళ్ళు ఆవేదన చెందుతున్నారు. సత్రం ఉనికిని దెబ్బతీసేందుకు కొందరు నిర్వహణ భాధ్యతను తప్పుబడుతున్నారని, ఇది ఎండోమెంట్ ఆధీనంలో ఉండాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి ఈ కుల సంఘాల సత్రం అంశంలో.. 2008లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఆర్యవైశ్య సత్రాలు, ఆలయాలకు.. దేవాదాయ శాఖతో ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేసింది. ఆ ప్రత్యేక జీవో జారీతో ఆర్యవైశ్యులకు స్వయం ప్రతిపత్తి లభించింది. ఇది కూడా నేడు సత్రం స్వతంత్రతకు ఓ ఆధారం. కానీ ఈ ప్రత్యేక జివో ఉన్నప్పటికీ కొందరు తప్పుదారి పట్టించే ప్రయత్నాలు ఆ సమాజంలో బాగా గందరగోళన్ని సృష్టిస్తున్నాయి.

ఇదే సమయంలో ఇటీవల ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వా సుజాత, ఆంధ్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాజేష్ పర్యటన సందర్భంగా, అంతర్గత విభేదాలే సత్రానికి తగిన గుర్తింపును ఆపుతున్నాయని అభిప్రాయపడ్డారు.

### పట్టా వివాదం.. మరో అడ్డంకి

సత్రం అధ్యక్షుడు కంభంపాటి రమేష్ తన ఆధార్ ఆధారంగా సత్రం స్థలం పట్టా కోసం దరఖాస్తు చేయడం కూడా మరో వివాదానికి కారణమైంది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంస్థ పేరుతో ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రతినిధి ఆధార్ ద్వారా దరఖాస్తు చేయడం సాధారణ పద్ధతి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర సత్రాలు కూడా ఇదే విధానం అనుసరించాయి. అయినప్పటికీ దీన్ని పెద్ద సమస్యగా చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కమిటి సభ్యులు తెలుపుతున్నారు. ఈ సంఘానికి సంభందించిన కొందరు వ్యక్తులు కమిటీపై తప్పుడు ప్రచారం చేయడం, సామాజిక విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆభిప్రాయ పడుతున్నారు. వాస్తవానికి కొత్తగూడెం ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఒక చరిత్రాత్మక వారసత్వం, ఒక ఆత్మగౌరవ చిహ్నం, ఒక సామాజిక ఐక్యతకు వేదిక. ఇది కేవలం భవనం కాదు, తరతరాల విశ్వాసం. స్వార్థపరుల విభేదాలతో ఈ పవిత్ర స్థల ప్రతిష్ఠను ఎవరు దెబ్బతీయకూడదు. ఆర్యవైశ్యులు కలసి నిలిస్తే సత్రం భవిష్యత్తు బలపడుతుంది, లేకపోతే అది ఆ సమాజ గౌరవంపై మచ్చ అవుతుందని పట్టణ వాసులు హితవు పలుకుతున్నారు. విభేదాలు కొనసాగితే ప్రతిష్ఠపైనే మచ్చలు పడతాయి. ఐక్యతతో కాపాడితేనే భవిష్యత్తు బలపడుతుందని తెలియ పరుస్తున్నారు.

## గంజాయి మత్తులో.. ఆన్లైన్ ఉచ్చులో..

(మొదటి పేజీ తరువాయి...)
జోరుగా నడుస్తున్నాయి. పాల్వంచ పట్టణంతో పాటు రూరల్ గ్రామాలలో యువత గంజాయికి అలవాటు పడుతూ తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ముఖ్యంగా పాల్వంచ రూరల్ లోని కమ్మరిగూడెం నుండి కొత్త సూరారం వెళ్లే మార్గం లో ఆకతాయిలు రాత్రి వేళల్లో ఈ మార్గాన్ని ఎంచుకొని మద్యం సేవిస్తుంటారని ఆ సీసాలను పొలాల్లో పడివేయడం వల్ల పలుమార్లు రైతులకు పొలాల్లో కాళ్లకు గుచ్చుకోపోయి గాయాలయ్యాయని రైతులు వాపోతున్నారు. ఎంత మంద లించినా మార్పు ఉండడం లేదని కొంతమంది తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. కొంత మంది యువత గంజాయి మత్తుకు బానిసై చదువు మధ్యలోనే ఆపేసి అల్లరి చిల్లరగా తిరుగుతున్నారు. మరికొందరు గంజాయి సేవించడానికి అప్పులు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్నారు. ప్రధానంగా ఇటు మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్మానుష్య ప్రదేశాలను కేంద్రంగా చేసుకొని గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోం ది. మత్తులో బలవన్మరణాలతో పాటు హత్య చేసే స్థాయికి దిగజారుతున్నారు.

### ఈజీ మనీకి అలవాటు పడి..

యువత ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. ఆన్లైన్లో గేమ్స్ ఆడటం, క్రికెట్ బెట్టింగ్లు పెట్టీ నష్టపోతున్నారు. పాల్వంచ పట్టణ కేంద్రానికి చెందిన ఓ యువకుడు ఇటీవల ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటై అప్పులపాలయ్యాడు, అతడి కుటుంబ సభ్యులు కొంత పొలం అమ్మి అప్పులు తీర్చారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృ ష్టి సారించి ఆన్లైన్ గేమ్స్, క్రికెట్ బెట్టింగ్తో పాటు గంజాయి, బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసు కోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

### వ్యసనాలకు దూరంగా ఉండాలి



చెడు వ్యసనాలకు, గంజాయి మత్తుకు యువత దూరంగా ఉండాలి. పిల్లలు కదలికలపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలి. ఆన్లైన్ బెట్టింగ్లు, పేకాట ఆడుతున్నట్లు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**సుమన్ , పాల్వంచ టౌన్ ఎస్ ఐ**

### బెల్ట్ షాపులు తీసివేయాలి:



యువత చెడిపోతున్నారు. మద్యం దుకాణాలను మండల కేంద్రాలకు మాత్రమే పరిమితం చేయాలి. బెల్ట్ షాపులు గ్రామాల్లో 24 గంటలు అందుబాటు లో ఉండటంతో తాగుడుకు బానిసలవుతున్నారు. ఇంట్లో పెద్దలు తాగి గొడవలు చేస్తుండటంతో పిల్లలు కూడా అదే తోవ పడుతున్నారు.

–బానోత్ బాలు
కేశవాపురం మాజీ సర్పంచ పాల్వంచ

# పినపాక జర్నలిస్టుల సంఘం అధికారులతో భేటీ





**పినపాక, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి ):** నూతనంగా ఏర్పడిన పినపాక జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షులు సత్రపల్లి సారయ్య నేతృత్వంలోని ఆ సంఘం ప్రతినిధుల బృందం మండలంలోని వివిధ శాఖల అధికారులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.తొలుత తహశీల్దా ర్ గొంది గోపాలకృష్ణ ను కలిశారు. అనంతరం ఎంపీడీవో సునీల్, ఎం పి ఓ వెంకటేశ్వర్లు ను కలిశారు. పలు అంశాలపై చర్చించారు.ప్రజల తరపున సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేయ డం జర్నలిజం ప్రధాన ధ్యేయమని అధ్యక్షులు సారయ్య తెలిపారు.ప్రజా సమస్యలను పట్టించుకోవడం, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. జర్నలిజం సమాజానికి అద్దం మాత్రమే కాదు, అభివృద్ధికి దారితీసే వంతెన కూడా అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.జర్నలిస్టులు సమాజానికి మేలుచేసే శక్తిగా నిలుస్తారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, సమస్యలను పరిష్కరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని అభిప్రాయపడ్డారు. సంఘానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పినపాక జర్నలిస్టుల సం ఘం గౌరవ సలహాదారు, యాగమటి గంగాధర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొత్త దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అత్తె లక్ష్మణ్, ఉపాధ్యక్షులు, వాగబోయిన సాంబశివరావు, కోశాధికారి క న్నె రమేష్, సభ్యులు గొడిశాల చంద్రం, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ఏర్పాటులో సీతారాం ఏచూరి కీలకపాత్ర

- సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 9(,ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని 13వ వార్డు ఏఎంసి కాలనీలో జరిగిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ని అధికారం నుండి దూరం చేయటం కోసం ఇండియా కూటమి ఏర్పాటు లో కీలకమైన పాత్ర పోషించినటువంటి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం చెందటం చాలా బాధాకరమని మొదటి వర్ధంతి సందర్భంగా ఏ, ఎం ,సి కాలనీలో ఏర్పాటు చేసినటువంటి సభలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ లౌకిక తత్వంతో ,కులాలకు ,మతాలకు అతీతంగా ,అందరూ ,ఐక్యంగా జీవిస్తున్నటువంటి కాలంలో మతోన్మాద బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం వలన మరలా కులాలు, మతాలు విభజన పేరుతో అనేకమంది అన గారినా వర్గాలపై దాడులు చేస్తుండటాన్ని సీతా రామ్ ఏచూరి గ తీవ్రంగా ఖండించే వారనీ ఇటువంటి సమయంలో ఆయన లేకపోవడం చాలా బాధాకరమనీ ఆయన ఆశయ సాధన కోసమే మనందరం అంకితభావంతో రాబోయే కాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి ,శాఖ కార్యదర్శి, సీత ,సభ్యులు అల్లాడి సత్యవతి ,రమ , గుండెలక్ష్మి కళావతి, శ్రీను, కృష్ణ, సుబ్బలక్ష్మి ,మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి ):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజి 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జాన్ మిల్టన్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలుగు విభాగం, సాహితీ సాంస్కృతిక విభాగ అధిపతి డాక్టర్ కపిల భారతి అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జాన్ మిల్టన్ మాట్లాడుతూ కాళోజీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అక్షరాన్ని ఆయుధంగా ప్రయోగించిన అసలు సిసలు తెలంగాణ కవి అని కాలోజీ తండ్రి మహారాష్ట్రకు చెందగా తల్లి కన్నడ ప్రాంతం చెందినవారు కానీ తాను మాత్రం అచ్చ తెలంగాణ వ్యక్తిగా తెలంగాణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడమే కాక ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ కాళోజి ప్రత్యక్షమై జనంలో తానుగా తానే జనంగా జీవించి ప్రజాకవిగా పేరు పొందారని అన్నారు. తెలుగు విభాగానికి చెందిన నందూరి రాంబాబు మాట్లాడుతూ బడి పలుకులు కాదు పలుకుబడులు కావాలి అని ఉద్బోధించిన వ్యక్తి కాళోజీ అని తెలియజేశారు. తెలుగు అధ్యాపకులైన సుబ్బరాజు మాట్లాడుతూ కాళోజి స్వేచ్ఛతో కూడిన బాధ్యతాయుతమైన జీవితానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత సామాజిక బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు.

## తెలంగాణ భాషా పరిరక్షణ కోసం ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ

- తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం : ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ

**కొత్తగూడెం,సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు మంగళవారం కాళోజీ 111వ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన ఆదర్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని,తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మాహనీయుడుగా అభివర్ణించారు.భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ గారి స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్,ఇ.శ్రీనివాస్,ఆర్ఐలు



లాల్ బాబు,సుధాకర్,నరసింహారావు,కృష్ణారావు మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నాకు ప్రాణ హాని ఉంది... ఈ బయ్యారం సెక్రటరీ ఆవేదన



**పినపాక, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ):** తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించినందుకు తననే చంపేస్తానని బెదిరిస్తున్నారని ఈ బయ్యారం సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పినపాక మండలం బయ్యారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఓ ఇంటి విషయంలో హైకోర్టు తీర్పును అమలు పరిచినందుకు తనను చంపేస్తా అని బెదిరిస్తున్నారన్నారు. తనకు ప్రాణ హాని ఉందన్నారు. తన తల్లి, పిల్లలు భయంతో బ్రతుకుతున్నామన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపామని సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేశారు. రోజు భయంతో ఉద్యోగం చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎలా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

## సంపూర్ణ ఆరోగ్యం సమకూరాలంటే యోగా ఏ ముఖ్య సాధన

- యోగ ఆరోగ్య మిషన్ యోగ గురువు నరేష్ గురూజీ



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 9 (ప్రజజ్యోతి ):** వయసుతో సంబంధం లేకుండా అందరూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే యోగాసనాలు, మెడిటేషన్ ద్వారానే సాధ్యమవుతుందని భద్రాచలం యోగ ఆరోగ్యం మిషన్ యోగా గురువు నరేష్ గురూజీ తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని కమ్మ సత్రం ఆడిటోరియంలో ఆగస్టు 11 తేదీ నుండి సెప్టెంబర్ 9 తేదీ వరకు పెద్ద ఎత్తున యోగా శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భద్రాచలం చెందిన ప్రముఖులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ గురూజీ మాట్లాడుతూ యోగా ద్వారా పలు సమస్యలను పరిష్కరించుకోవడమే కాకుండా మానసిక ప్రశాంతత పొందుతారని తెలిపారు. యోగాకు వయసుతో సంబంధం లేదని అందరూ పాల్గొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని కోరారు. యోగా చేసేవారి కోసం కమ్మ సత్రం చైర్మన్ అడుసుమిల్లి జగదీష్, సభ్యులు బి. రామారావు,ఎం. వీరయ్య , చావా లక్ష్మీనారాయణ పి. సత్యనారాయణలు ఎంతో ఉదారతతో ఆశ్రయం కల్పించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం కమ్మ సత్రం నాయకులు పి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, వీరయ్య తో పాటు పలువురు యోగా అభ్యాసకులు పాల్గొని యోగా ద్వారా తాము పొందిన అనుభూతిని వివరించారు.అనంతరం కమ్మ సత్రం చైర్మన్ అడుసు మిల్లు జగదీష్ ను, యోగా గురువు నరేష్ గురూజీని, యోగా నిర్వహకులు రాజా కే వెంకటేశ్వర రావు ( కె వి )లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## బదిలీ అయిన అధికారికి ఘన సన్మానం



**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా డిజి యం (ఇ అండ్ యం) గా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియాకు బదిలీ అయిన జే.క్రిస్టఫర్ ను మంగళవారం జియం కార్యాలయంలో ఏరియా జియం వి. కృష్ణయ్య, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇల్లందు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతలో క్రిస్టఫర్ కీలక పాత్ర పోషించారని, వార్షిక లక్ష్య సాధనలో తన వంతు కృషి చేశారన్నారు. కొత్తగూడెం ఏరియాలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, కేఓసి పిఓ గోవింద రావు, జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, డీజియం (సివిల్) రవికుమార్, డీజియం (ఫైనాన్స్) మధుబాబు, డీజియం (ఏరియా వర్క షాప్) నాగరాజు నాయక్, కే.రాందాస్, యస్. దిలీప్ కుమార్, పులి పుర్ణచందర్, బి. శ్యాం ప్రసాద్, మహేశ్వర్, డాక్టర్ కె. శారద దేవి, చిన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హార్నెట్125, షైన్ 100డిఎక్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** ఇల్లందు పింగళి హోండా షోరూంలో కొత్త బైక్ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ వాహనాలను మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పింగళి హోండా షోరూం అధినేత పింగళి నరేష్ మాట్లాడుతూ షైన్ 100 డిఎక్స్ బండి మధ్యతరగతి ప్రజలు, చిన్నకారు రైతులకు ఎక్కువ మైలేజ్, తక్కువ ధరతో ఉపయోగపడుతుందన్నారు. హార్నెట్ 125సిసి మోనో సస్పెన్షన్, గోల్డెన్ ఫ్రంట్ ఫోర్క్, బ్లూటూత్ కనెక్టివిటీ, సింగిల్ – ఛానల్ ఏబీఎస్, టీఎఫ్‌టీ కన్సోల్ లాంటి అధునాతన ఫీచర్లు యువతను ఆకట్టుకునే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య షోరూం యజమాని పింగళి నరేష్ వ్యాపారంలో రాణించి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిట్టిబాబు, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నర్సింహారావు, గందె సదానందం, ధనుంజయ్, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ బిల్లా, పగడాల చందు, మాధవ్, హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి



**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందు కోర్టు ఆవరణలో ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్, ఖమ్మం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులపై ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న భౌతిక దాడులను నిరసిస్తూ రెడ్ బ్యాడ్జిలు ధరించి వారికి సంఘీభావం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి న్యాయవాద చట్టాన్ని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇలాంటి దాడులు పునరావృతమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, పి. గోపీనాథ్, పి. బాలకృష్ణ, పి. యాకయ్య, పి. వెంకట నరసయ్య, పొన్నం అనిల్, టి. మహేశ్వరరావు, ఎం. సత్య ప్రకాష్, పి. జయప్రకాష్, కె. సుధాకర్, బి. రవికుమార్ నాయక్, సిహెచ్. నవీన్, పి. ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ పూల మాల వేసి నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాళోజి నారాయణరావు కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



# సురవరం జీవితం తెరిచిన పుస్తకం : కూనంనేని

- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ
- కమ్యూనిజానికి అంత లేదు.. కమ్యూనిస్టులకు మరణం లేదు
- దేశం ప్రమాదపుటంచున ఉంది - బాగం
- సురవరం స్ఫూర్తితో ముందుకు సాగాలి
- నివాళ్లర్పించిన పలువురు





**కొత్తగూడెం సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి ):** కమ్యూనిజానికి అంతం లేదు, కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారంకొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలువేసి నివాళ్లర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలోసంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితంతెరిచిన పుస్తకం అన్నారు.విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూని విద్యారంగ సమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘంనేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్నఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసే వారని చెప్పారు.పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని చెప్పారు. 83 ఏళ్లపాటు జీవించిన ఆయన64 సం.లుగా ప్రజాజీవితాన్ని గడిపారని చెప్పారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకురెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులుసైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తునప్రచారాన్ని,ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయినతర్వాత కూడా ఉధ్యమ స్పూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయినకమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపుకమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటుమనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మికకర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు.పదునైన ఉధ్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని,ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూ దేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజేపి ప్రజలపై అప్రకటితయుద్ధాన్ని సాగిస్తోందని చెప్పారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్భందాల పాలుచేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని, ఇలాంచి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్కకమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులను కోరుకుంటుందని చెప్పారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరుఅంటున్నార, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారా ప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్పూర్తిని నింపి నిలదీసే వందలాదిగొందుకలవుతారని అన్నారు. 18సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మందివిద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు పున్న నేత సురవరం అని,యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరం అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగాపనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రధానభూమిక పోషించారని,మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసినకృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిటఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకురాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా,చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు.సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్నంటేపేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమని చెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లానాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూ కమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతరాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారిపోరాటాలు, స్పూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు.అనంతరం పినపాక ఎంఎల్ఎ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలోఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఎ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారాపడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యలపరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్పూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకుసాగాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసంబ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నాని, వారికి సమస్యల పరిష్కారం తప్పపదవులతో పనిలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరివెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాధం,టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్లచంద్రశేఖర్,ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దేది గురువులే

- ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**జూలూరుపాడు,సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :** కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేశారు అనంతరం ఉపాధ్యాయులు ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని జీవితంలో గుర్తుండే వ్యక్తి గురువు మాత్రమే అని అన్నారు. తేజ్ కుమార్ అప్పటికి ఇప్పటికీ విద్యలో చాలా మార్పు వచ్చిందని పూర్వకాలంలో విద్య భక్తిశ్రద్ధలతో ఉండేదని ఇప్పుడు విద్య పట్ల విద్యార్థులు పూర్తి శ్రద్ధ భావనలు పెట్టడం లేదని ఉపాధ్యాయులు తిట్టిన కొట్టిన సమస్యగా తయారైందని. చదువుకున్న వారు సైతం నేరాలకు పాల్పడుతున్నారని ఇలాంటి విషయాలు సమాజానికి మంచివి కావని అన్నారు అనంతరం మండల వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గురువులను శాలువాలతో సన్మానించారు మెమెంటోలను సైతం అందించారు అనంతరం ఉపాధ్యాయ ఏర్పాటుచేసిన టిఎల్ఎం ఎగ్జిబిషన్ ను పరిశీలించారు.



# బారాసాకు గుడ్ బై చెప్పిన మాజీ సర్పంచ్ రాములు

- 30 కుటుంబాలతో కాంగ్రెస్ తీర్థం.
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**జూలూరుపాడు, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జూలూరుపాడు మండల పరిధిలోని చింతల్ తండా మాజీ సర్పంచ్ భూక్య రాములు బారసాకు గుడ్ బై చెప్పి తన అనుచరులతో మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాజీ సర్పంచ్ రాములు తన అనుచరులను సుమారు 30 కుటుంబాల వారిని ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమానంగా న్యాయం జరుగుతుందని అన్ని గ్రామాలను అభివృద్ధి ముఖ్యంగా ఆరోగ్య ఆర్టీల పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని చింతల్ తండా, లైన్ తండాలకు సంబంధించి అభివృద్ధి గురించి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అయితే గత కొంతకాలంగా మండల బా రాసాలో కార్యకర్తలకు ధైర్యం చెప్పే నాయకులు లేకపోవడంతో ఎవరిదారి వారు చూసుకుంటున్నట్లు తెలుస్తోంది అయితే అందరిని కలుపుకుని పోయే నాయకులు లేక ఎవరిదారి వారు చూసుకుంటున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు,అల్లాడి నరసింహారావు వేల్పుల నరసింహారావు, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- 65 మంది కి 65 లక్షల 7 వేలు .



**జూలూరుపాడు సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు 65 మంది లబ్ధిదారులకు సుమారు 65 లక్షల ఏడు వేల 700 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఉపాధి హామీ కూలీలకు గడ్డపారలను పారలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం హాలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆరు గ్యారంటీల పథకాల ద్వారా లబ్ధిదారులందరకు మాట ఇచ్చిన ప్రకారం న్యాయం చేస్తామని అన్నారు ప్రజల మద్దతుతో తాను గెలిచానని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు మండలాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని ఇందిర ఇండ్లు రానివారు కానీ రేషన్ కార్డులు లేని వారు కానీ ఎలాంటి భయాలకు లోన్ కావద్దని రానివారికి మళ్ళీ ఇండ్లు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, మధుసూదన్ రావు, మంగీలాల్ నాయక్ అధికారులు సీఐ శ్రీలక్ష్మి,తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# టీమ్స్ డ్రైవర్లు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి ):** భద్రాచలం ఆర్టీసీ డిపోలో టీం డ్రైవర్లు పని ఒత్తిడికి వ్యతిరేకంగా, పని భారాన్ని తగ్గించాలని, డ్యూటీలో టీం డ్రైవర్లకు కండక్టర్లు గాని డ్రైవర్లు కానీ ఇవ్వాలని గత రాత్రి నుంచి సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు భద్రాచలం సిఐటియు తన సంపూర్ణ మద్దతు తెలియజేసింది. సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో గౌరవ అధ్యక్షులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ బీన్స్ డ్రైవర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు తెలియజేశారు. వారి డిమాండ్లను డిపో మేనేజర్ వెంటనే అంగీకరించి సమ్మె విరమణ కృషి చేయాలని కోరారు. కార్మికులపై పని ఒత్తిడి వేధింపులకు వ్యతిరేకంగా ఏ టి యు గతంలోనే అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. సిఐటియు నాయకులు ఎం. బి. నర్సారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, సిఐటియు నాయకులు వైవి రామారావు మాట్లాడుతూ ఈ విధంగా కార్మికులపై పని ఒత్తిడి పెంచి భారాలు వేసి ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని వెంటనే ఆర్టీసీ అధికారులు జోక్యం చేసుకొని డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేశారు. టీమ్స్ డ్రైవర్లు చేసే పోరాటానికి ఏటీఎం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు ఎం. వి. వి. ఎస్. నారాయణ, సిఐటియు సీనియర్ నాయకులు నకరికంటి నాగరాజు, సప్లై జిల్లా నాయకులు రవి తమ మద్దతు తెలియజేశారు.

# ఘనంగా కాళోజీ జయంతి కార్యక్రమం




**చర్ల, సెప్టెంబర్ 09: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో తెలుగు విభాగం వారిచే కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు భాష ఉపాధ్యాయుడు కొంగూరు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కాళోజి నిరంతరం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు అని ప్రతి విషయాన్ని ప్రశ్నించారు అని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని రజాకారులను ఎదిరించి జైలు జీవితం గడిపారు అని నిజాం రాజును ఎదిరించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాటంచేసారు అని తన కోసం కాకుండా ఇతరుల బాగు కోసం పోరాడే తత్వం సామాజిక స్పృహ కాళోజీలో ఉన్నాయని ఈ మహనీయుని జయంతిని తెలంగాణ ప్రజలు అందరూ జరుపుకోవాలని వారి త్యాగాలను గుర్తించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ముందుగా కాళోజి చిత్రపటానికిపుష్పాలంకరణ చేసి అనంతరం తెలంగాణ కవుల వేషధారణ లో కాలోజి నారాయణరావు, దాశరధి కృష్ణమాచార్యులు, రంగాచార్యులు, పీవీ నరసింహారావు , బమ్మెర పోతన వేషధారణలో వచ్చిన విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్య అతిథిగా కొసరాజు హరిచరణ్,. ప్రిన్సిపల్ వర్మ రాజు, వైస్ ప్రిన్సిపల్ ఎంవిఎల్ నరసింహారావు. తెలుగు విభాగము నుండి కొంగురు ప్రదీప్ కుమార్ ,రమాదేవి ,సౌజన్య కాళోజి గురించి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బోసు బాబు, క్రాంతి కుమార్ ,సునీత, శ్రీధర్ బాబు, లావణ్య,చైతన్య , శ్రావణి , సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పరిశుద్ధ మరియమ్మ జన్మదిన వేడుకలు




**ఆళ్ళపల్లి. సెప్టెంబర్9. ప్రజాజ్యోతి:** ప్రతి ఏడాది సెప్టెంబర్ 9న పరిశుద్ధ మరియమ్మ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించుకోవడం జరిగిందన ఆర్సియం పునీత పౌల్, పేతురు దేవాలయ విచారణ గురువు తీరు హృదయ సభ గురువులు సిద్దెల జేసుప్రసాద్, ఉపగురువు వరుణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 9న సర్వ మానవాళికి పవిత్రురాలైన పరిశుద్ధ మరియమ్మ, లోకరక్షకుడైన ఏసుప్రభుకు పవిత్ర జన్మనిచ్చిన తల్లి పరిశుద్ధ మరియమ్మ, మద్యస్థ ప్రార్ధన సహాయంతో భక్తుల కోరికలను నెరవేర్చి చిన్నారి పిల్లలకు దర్శనమిచ్చి పలు పట్టణ ప్రాంతాల్లో వెలసిన ఆరోగ్యమాత, వేలంగిని మాతగా కొనియాడడం క్రైస్తవ భక్తుల విశ్వాస ఘట్టమన్నారు. ప్రతిఏటా మే, అక్టోబర్ మాసంలో పూజిత మరియమ్మ జపమాల మాసంగా, శ్రీ సభ నియమించిన జపమాల కార్యక్రమాలను సైతం ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విచారణలోని, క్రైస్తవభక్తులు, విశ్వాసులు, కుటుంబాల సమేతంగా ప్రత్యేక పరిశుద్ధ మరియమాత జపమాల, పూజిత మాసంగా, నిష్కలంక పరిశుద్ధ మరియమ్మ జపమాలను జపించడం ఆనవాయితీ వస్తుందన్నారు. పరిశుద్ధ మరియమ్మ పలు ప్రాంతంలోని అనేకమంది చిన్నపిల్లలకు దర్శనమిచ్చి, గ్రామాల ప్రజల స్థితిగతులను, అద్భుతాలను, స్వస్థతలను కేవలం 53 పూసల జపమాలతో అద్భుతాకు చేసి, ఆరోగ్యమాతగా ఇహపర లోకంలోవెలిసిన పరిశుద్ధ మరియమ్మ మాత్రమే అని కొనియాడారు. చిన్నారి పిల్లలకు, భక్తులకు దర్శనాలను చూపిన విధానాలను క్రైస్తవభక్తులు, నాటినుండి నేటివరకు, ఆర్సీఎం క్రైస్తవ భక్తులు, సెప్టెంబర్ మే,అక్టోబర్ మాసంలో పరిశుద్ధ మరియమ్మకు ప్రత్యేకించి సమర్పించిన మాసంగా పరిగణిస్తూ జపమాలను జపించడం జరుగుతుందని. పలు దేశాలలో అనుగ్రహిత ప్రభువుతల్లి, మహిళలందరిలో ఆశీర్వదించిన మరియా జాకీమన్నమ్మల గారాల. పట్టి, వరపుత్రుని మోసిన బంగారుతల్లి, పరిశుద్ధ మాతగా కొనియాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ సిస్టర్ విమల కాన్వెంట్ సుపీరియర్ ప్రశాంత, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్,కిరణ్, సంఘపెదాలు, నాగేశ్వర్ రావు మరియదళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలిఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి పథకాలు పేదలకు వరం:కూనంనేని

- రూ.44.28లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి) :** పేదవర్గాలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని, అందుకోసం పేదలకు, పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై, ప్రతిపౌరుడిపై ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం జరిగిన సిఎం రిలిఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల లబ్దిదారులకు అందించిన అనంతరం అయన మాట్లాడుతూ సిఎం రిలిఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని, ఐతే ఫండ్ మంజూరులో భారీ స్థాయిలో కోతవిధించి తక్కువ మొత్తంలో మంజూరి చేయడం సరైంది కాదని, వైద్యం కోసం ఖర్చు చేసిన మొత్తంలో కనీసం 75శాతం బిల్లు ప్రభుత్వం చెల్లించేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు పెళ్లిల్లు చేయలేని పేదలకు కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎన్నికలకు ముందు రాష్ట్రప్ర భుత్వం ప్రకటించిన విధంగా తులం బంగారం పథకాన్ని సత్వరమే అమ్మలు చే సి అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్నవారందరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నైనిషా ఫౌండేషన్ నిత్యవసరాల వితరణ




**చర్ల, సెప్టెంబర్ 09: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం కొత్తగట్ల గ్రామం లో నివసిస్తున్న మడకం పుల్లయ్య వృద్ధాప్యం వల్ల ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆ గ్రామంలో నివసిస్తున్న మాజీ సర్పంచ్ మురళి వారికి చేయూతని ఇద్దామని తలచి పుల్లయ్య పరిస్థితిని నైనిశా ఫౌండేషన్ సెక్రటరీ మట్టిపల్లి సంతోష్ యాదవ్ కి తెలియజేశారు . విషయం తెలుసుకున్న సంతోష్ యాదవ్ తమ ఫౌండేషన్ బృందంతో కొత్తగట్ల గ్రామానికి చేరుకుని మడకం పుల్లయ్యకు 25 కేజీల బియ్యం , నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. కొత్తగట్ల మాజీ సర్పంచ్ మురళి, నైనిశా ఫౌండేషన్ సెక్రటరీ సంతోష్ యాదవ్ , రాము , పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల పాలభిషేకం



**కొత్తగూడెం,సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి ):**కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పాలభిషేకాన్ని చేశారు. జడల అంజయ్య ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య కృషితోనే 10 లక్షల ప్రమాద బీమా సాధ్యమైంది అని, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, రఘురాం, కుమార్, వెన్నం సతీష్, నరేష్, సల్మాన్, ఎస్ కే పాషా, నరసింహారావు, గోపి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపురంలో ఆరోగ్య శిబిరం



**చర్ల, సెప్టెంబర్ 9: (ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో మంగళవారం సత్యనారాయణపురం పీ హెచ్ సి పరిధిలోగల చెన్నాపురం గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది .ఈ వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పడం జరిగింది కాచి చల్లార్చిన నీళ్లను మాత్రమే త్రాగాలని, దోమల కుట్టకుండా దోమతెరలు అందరు వాడాలని గ్రామస్తులకు చెప్పారు.అందరు పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని నీరు నిలువ లేకుండా చూసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో....డాక్టర్ .దివ్యనయన, హెచ్ వి . తిరుపతమ్మ,హెల్త్ అసిస్టెంట్స్. పీ సుబ్బారావు, టీ .వరప్రసాద్, ఏ యెన్ ఏం . కవిత, ఆశ ,దేవ, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లంబాడీల హక్కుల కోసం నూతన జేపసీ రూపకల్పన





**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 9,ప్రజా జ్యోతి :**పాల్వంచ మండల కేంద్రంలోని బంజారా భవనంలో బంజారా నాయకుల సమావేశంలో టౌన్,రూరల్ లంబాడీల నూతన జేఏసీని ఎన్నుకున్నారు.జేఏసీ అధ్యక్షుడిగా గూగులోత్ దేవిలాల్ నాయక్,ఉపాధ్యక్షుడిగా ధర్మసోత్ ఉపేందర్ నాయక్,కన్వీనర్‌గా గూగులోత్ కుశ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఐఎన్టీయూసీ నాయకులు బాలు నాయక్,రాము నాయక్,తులసిరామ్ నాయక్‌లను జేఏసీ అధ్యక్షులుగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులుగా గిరి ప్రసాద్,పరమేష్‌నాయక్,కుమార్ నాయక్,రాంబాబు నాయక్,శేఖర్ నాయక్,భద్రు నాయక్,భరత్ నాయక్,సురేష్ నాయక్ ఎన్నికయ్యారు,ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం రాజీపడని పోరాటాలు చేస్తామని,తమను ఎన్నుకున్న జాతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం మార్కెట్ యార్డు నుండి పోస్టాఫీసు వరకు జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలో ప్రతి బంజారా బిడ్డ పాల్గొని బంజారాల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చందు నాయక్, నందిని,లింగ్యా నాయక్,ఎంపీటీసీ శంకర్,నగేష్,దీప్ సింగ్,పరమేష్ ధోనపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఘన శ్యామ్ సోలంకి



**టేకులపల్లి,సెప్టెంబర్09, ప్రజాజ్యోతి:** మండలంలోని లచ్చగూడెం గ్రామంలో పంచాయతీ స్థాయి సెట్యూరేషన్ క్యాంపు ఆర్థికమంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఘనశ్యామ్ సోలంకి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాలు తెరవడం, జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి అవగాహన కల్పించి నమోదు చేయడం, కె. వై.సి. నమోదు, నామినేషన్ సౌకర్యం, క్లెయిమ్ చేయని డిపాజిట్లపై అవగాహన కల్పించడం, వివిధ బ్యాంక్ పథకాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఖాతా దారులకు మెరుగయిన సేవలు అందించే విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంజలో ఉందని తెలియచేశారు.రీజనల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నదన్నారు. మన జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా మునుపెన్నడూ లేనివిధంగా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని,మునగ,కొరమీను పెంపకం,మేకల పెంపకం, కౌజుపిట్టల పెంపకం , పుట్టగొడుగుల పెంపకం ఇలా ప్రజల ఆదాయాన్ని పెంచే విధంగా కృషిచేస్తున్నారని, గ్రామీణ యువత కు ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ప్రయత్నాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సబ్సిడీ పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయని, వాటిని సక్రమంగా ఉపయోగించి ప్రజలు తమ ఆదాయాన్ని పెంచుకోవాలని, సూచించారు. పంట రుణాలు తీసుకున్న రైతులు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలని తద్వారా తక్కువ వడ్డీ ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి, రుణ చరిత్ర సరిగా ఉంచుకోవడం ద్వారా బ్యాంకుల నుండి మరిన్ని సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు తమ బ్యాంక్ విరివిరిగా రుణాలు ఇస్తున్నట్లు వివరించారు. పి ఎం జె జె బి వై , పి ఎం ఎస్ బి వై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో రెండు లక్షల రూపాయిల జీవిత బీమా, 20 రూపాయిలతో రెండు లక్షల రూపాయిల ప్రమాద భీమా పొందవచ్చని వారు తెలిపారు. అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఈ పథకం పొందవచ్చని వారు తెలిపారు. ప్రతి వ్యక్తి బ్యాంక్ లావాదేవీలపై అవగాహన పెంచుకుని ఆర్థికంగా దృఢంగా, సురక్షితంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లో తమ శాఖల ద్వారా ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంజలో ఉందని వారు తెలియచేశారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా తమ శాఖలు, వినియోగదారుల సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని వారు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం ఖాతాదారులు తమ అన్ని శాఖలు, వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా సులభంగా కె.వై.సి.వివరాలు సవీకరించుకోవచ్చని వారు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో తమ అన్నిశాఖలు పనిచేస్తున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీకాంత్,లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, మేనేజర్ (ఎఫ్.ఐ)భానుపద్మ శ్రీ ,టేకులపల్లి శాఖ మేనేజర్ ముఖేష్,పంచాయతీ సెక్రటరీ కవిత, సి.యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్, సి.యస్.లు,ఫ్.ఓ.ఎస్.కృష్ణ, సి.ఎఫ్.ఎల్.కౌన్సిలర్లు నాగేశ్వరరావు, జగ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**టేకులపల్లి,సెప్టెంబర్09, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని రోళ్ళపాడు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి పాఠ్య పుస్తకాలు, నోట్ బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం,చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు. భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు,అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు.విద్యార్థులకు తగిన వసతులు,పరిశుభ్రమైన వాతావరణం,నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి లోపం చోటు చేసుకోరాదని స్పష్టంచేశారు. ప్రతిరోజూ నిర్ణీత మెనూ అమలు అవుతున్నదో లేదో తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల హాజరు,బోధనా విధానాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని వారు తెలిపారు.ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యం లేదా లోపం తలెత్తితే సంబంధిత వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని వారు హెచ్చరించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టిబాబు,పంచాయతీ సెక్రటరీ రాజు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి

- తుడుం దెబ్బ జాతీయ కో - కన్వీనర్ కల్తి సత్యనారాయణ



**టేకులపల్లి,సెప్టెంబర్09,ప్రజాజ్యోతి :**మండలం కొప్పురాయి గ్రామంలో సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగించే విధంగా తీర్పు రావాలని,ఆదివాసులకు న్యాయం జరగాలని రవి దొర ఆధ్వర్యంలో మంగళవారం గ్రామదేవతలకు బొడ్రాయికు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ జాతీయ కో–కన్వీనర్ కల్తి సత్యనారాయణ, తుడుం దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ లోని తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని అశ్వారావుపేట,దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల నుంచి సీయంఆర్ఎఫ్ సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను సంబందిత అధికారికి అందజేయడం జరిగిందని తెలియ జేసారు.



# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 63 కేజీల గంజాయి

- ఎస్సై బాధావత్ రవి ఆధ్వర్యంలో తనిఖీలు
- సుమారు 36. 79 లక్షలు విలువ చేసే గంజాయి.




**జూలూరుపాడు, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని మాచినేనిపేట తండా వద్ద జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో సుమారు 63 కేజీల గంజాయి ప్యాకెట్లను బొలెరో వాహనాన్ని సైతం స్టేషన్కు తీసుకువచ్చారు అనంతరం సిఐ శ్రీలక్ష్మి మంగళవారం విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి పూణే కు గంజాయి గంజాయిని తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఈ గంజాయి తరలించే ప్రయత్నంలో మొత్తం ఐదుగురు వ్యక్తులు ఉన్నారని అయితే ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 36.79 లక్షల వరకు ఉంటుందని బొలెరో వాహన డ్రైవర్ తేజ్ కుమార్ భాస్కర్ రావులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మిగతావారు పరారీలో ఉన్నారని మద్యానికి బానిసై డబ్బులు కోసం గంజాయిని తరలిస్తున్నామని విచారణలో తేలిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎవరైనా అక్రమంగా గంజాయిని తరలించిన ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవని యువత పెడదో పట్టకుండా మంచి మార్గంలో నడవాలని సూచిస్తున్నారు.

## ఘనంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం





**దమ్మపేట, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలం, దుర్గం గొల్లగూడెం, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ,తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్ చంద్రకళ తెలియజేసారు . ఈ కార్యక్రమంలో చంద్రకళ మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియ జేశారు. తెలుగు భాష ప్రాముఖ్యత, సంస్కృతి, సాహిత్య వారసత్వం గురించి ఉపాధ్యాయులు ప్రసంగించారని ,ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు సనప రాజేష్, బానోత్ సురేష్ లను సన్మానించడం జరిగిందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ వ్యాసాలు, పాటలు, పద్యాలు ప్రదర్శించారని తెలియజేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే గారూ...మసీద్ రోడ్డుకు మరమ్మతులు చేయించండి

- -సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 9 (ప్రజా జ్యోతి ):** సారపాక మసీద్ రోడ్డు – తాళ్లగొమ్మూరు వెళ్లే రహదారి చాలా దారుణంగా ఉందని ఈ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు స్థానికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా ఈ రహదారిలో గుంతలు ఏర్పడి వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు ఈ రహదారిపై నడవాలన్నా, ప్రయాణించాలన్నా నానా అవస్థలు పడుతున్నారని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మరమ్మతులు చేపట్టడంలేదని పేర్కొన్నారు. వర్షం వస్తే ఈ దారిలో కనీసం నడిచే పరిస్థితి కూడా లేదని ఎమ్మెల్యే గారూ మీరైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఆ వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా చెరువుసింగారంలో పట్టా భూమిలోకి వెళ్లి ఫారెస్టు అధికారులు పత్తి మొక్కలు పీకిన సంఘటనపై బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పాయం ఈవో కంది మహేష్ను పిలిచి దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం పూర్తయిన వెంటనే రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజిని, ఎస్. అబిదా, కనకం వెంకటేశ్వర్లు, బత్తుల గోపాలరావు, సర్పా సత్యనారాయణ, సర్పా ముత్తయ్య, సున్నం లక్ష్మయ్య, తాటి కాసులమ్మ పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్ శిక్షణ



**టేకులపల్లి, సెప్టెంబర్ 09, ప్రజాజ్యోతి:** మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరగాలని పథకాల ఫలాలు గిరిజనులకు సంపూర్ణంగా అందజేయాలని గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని రైతు వేదికలో శిక్షణ శిబిరం ఎంపీడీఓ మల్లీశ్వరి మంగళవారం ప్రారంభించారు. మండలంలో శిక్షకులుగా ఎన్నికైన వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు జి. వెంకట్రావు, వజ్జా పార్వతి, డి .రామచంద్ర సింగ్ ,పి. నాగేశ్వరరావు,కె అనురాధ పాల్గొన్నారు.

## జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ సీజ్



**భద్రాచలం, సెప్టెంబరు 9,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పటల్ ను ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా అదనపు వైద్యాధికారి సైదులు సీజ్ చేశారు. భద్రాచలం నుంచి కూనవరం వెళ్లే రోడ్డులో శుభం ఫంక్షన్హాల్ సందులో ఆసుపత్రిలో ఎలక్ట్రో హెర్బల్ ఇటలీ వైద్యవిధానంతో వైద్యం చేస్తున్న ప్రయివేటు క్లినిక్ ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని పట్టణ ప్రజలు కొందరు పీవో దృష్టికి తేవడంతో పీవో ఆదేశాల మేరకు అదనపు వైద్యాధికారి సైదులు, డిప్యూటీ డీఎంహెచ్వో చైతన్యలు ఆసుపత్రిని సందర్శించి వివరాలు సేకరించి ఎలాంటి అనుమతులు లేకుండా ఆసుపత్రి వైద్యులు గురు రామకృష్ణ ఐదేళ్లుగా ఆసుపత్రిని నిర్వహిస్తున్నాడని ఆసుపత్రి రికార్డుల ద్వారా బహిర్గతమవడంతో జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆయుష్ వైద్యాధికారి, పాయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నేరుగా గిరిజనులకు అందాలి

- -ఐటీడీఏ ఏపీవో దేవిడ్రాజ్



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 9 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనుడికి నేరుగా అందించాలని, ఈ విషయంలో మండల లెవల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ ఏపీవో దేవిడ్గాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ పథకానికి సంబంధించి నోడల్ అధికారి, ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన గ్రామస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని కృష్ణసాగర్, నకిరిపేట, ఉప్పుసాక పంచాయతీల పరిధిలోని అంగన్వాడీ, ఏఎన్ఎం, టీచర్లు, ఫారెస్టు అధికారులు, వెలుగు సమాఖ్యలు, ఎన్జీవో, పంచాయతీ కార్యదర్శులు, వీవో సభ్యులతో శిక్షణ నిర్వహించగా శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో మోడల్ గ్రామంగా ఆదికర్మ యోగులుగా మారి కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలను 2030 కల్లా మోడల్ గ్రామాలుగా తయారుచేయడం, విక్షిత్ భారత్లో భాగంగా సేవ సమర్పణ, సంకల్ప నినాదంతో ఆదివాసీ గిరిజనులకు అన్నిరకాల పథకాలపై అవగాహన కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు. మండల లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి అర్హులను గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి పథకానికి సంబంధించిన అంశాలను బోర్డుపై రాయించి అర్థమయ్యే రీతిలో బోధన చేసి ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ డబ్ల్యువో నాగరాజు, హెచ్ఐవో రవి, హెచ్ఎం ఉషారాణి, సీసీ రాంబాబు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**అన్నపరెడ్డిపల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:** అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర జూనియర్, డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ భాష, యాస ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహనీయుల త్యాగ ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, వారు చూపిన ఉన్నత మార్గంలో విద్యార్థులు నడవాలని సూచించారు. కాళోజి సేవలను ఆయన స్మరించారు. కార్యక్రమంలో ఎ.టి.పి. శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పి.డి. డాక్టర్ రఘువరన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

